మూడు ఏభయిలు!!!

అవధానుల జగన్నాధరావు &
మల్లంపల్లి గాంధీ రామారావు

విశ్వనాథం -

అప్పు తీర్చే అలవాటు లేనివాడికి అప్పు చేసే హక్కు లేదు ఒక వేళ నువ్వా హక్కు ఉందనుకున్నా, అప్పు తీర్చడం అలవాటు లేనివాళ్ళకి అప్పీయక పోవడం నా అలవాటు. నా అలవాటుతో నిన్ను బాధిస్తే నన్ను క్షమించు

-నీ తమ్ముడు
పార్వతీశం.

ముప్పై ఏభయి రూపాయిలు అప్పుగా కావాలని చిట్టిని పంపిస్తే ఈయకపోవడమే కాకుండా, అనవసరమైన అభిప్రాయాలు వెల్లడి చేస్తూ ఉచిత సలహాలిస్తూ వ్రాసిన చీటీ చూసి ఒళ్ళు మండిపోయింది. కోపంతో దాన్ని ముక్క ముక్కలు చేసి సైడు కాలువలో పారేశాను.

నాకన్నా చిన్నవాడూ, నా సహాయంతో చదువు వెలిగించిన వాడూ బోడి సలహాలు యిచ్చేసరికి ఒళ్ళంతా కోపంతో ఊగిపోయింది

"చూడండి! మీ తమ్ముడికంటే పక్కింటి సుబ్బారావు గారికే మన మీద నమ్మకం ఎక్కువ ఉన్నట్టుంది. అడిగిన వెంటనే కాదనకుండా వంద రూపాయలు పంపించారు ఆ విషయాన్ని తలచుకొని మీరట్టే బాధపడకుండా, త్వరగా తెమలండి. సినిమా ప్రారంభమైపోతే నాకు చిరాగ్గా ఉంటుంది" అంది వసంత

టెంపో మీద వెళ్ళినా, ఆలస్యం అవడంవల్ల సినిమా టిక్కెట్లు బ్లాకులో తీయవలసి వచ్చింది. బాల్కనీలో కూర్చున్నాం అందరం అక్కడి నుండి హాలు హాలంతా కనపడుతోంది. గిజర్వ్ క్లాసులో కూర్చుని ఉన్న పార్వతీశాన్ని, కుటుంబాన్నీ చూసి "మీ తమ్ముడికి మరి అంత పీనాసితన మేమిటండీ? మనలా అన్ని సినిమాలు చూస్తున్నట్టు కూడా అనిపించదు నెలకోసారి చూసే ఆ ఒక్క సినిమానీ. మనలా బాల్కనీలో కూర్చుని హాయిగా చూడొచ్చుగా. అందరిలా రెండు ఏభయిలు కాకుండా, మీ తమ్ముడొక్కడూ మూడు ఏభయిలు బ్రతికేద్దామనుకుంటున్నాడా?" అంది వసంత కాస్త వ్యంగ్యంగా.

"కక్కుర్తి వెధవ! చిన్నప్పటి నుండీ వాడికా డబ్బు ధ్యాసే చదువుకునే రోజుల్లో నాన్న యిచ్చే పాకెట్ మనీలో కూడా ఆదాతే వాడికి. ఆ రోజుల్లోనే వాడి ముఖానికి సుఖపడే యోగంలేదు ఇప్పుడెక్కడి నుండి వస్తుంది? ఈ రోజు నా అవసరం వచ్చిందని యింత సోది చెప్పాడు. రేపు వాడికీ, వాడి కుటుంబానికీ నా అవసరంరాకపోదు. అప్పుడు నేనూ నేర్పిస్తా వీడికి పొదుపు పాఠాలు" అన్నాను. -

సాయంకాలం వాడు చిట్టి చేత పంపించిన, చీటీ జ్ఞాపకం వచ్చి నాలుగు కంపా కోలా సీసాలూ, నాలుగు పాప్‌కార్న్ పొట్లాలూ ఖాళీ అయిపోయాయి -సినిమా పూర్తయేసరికి

హాలు బయటికి వచ్చి, రెండు ఏర్స్ పెట్టెలు కొనుక్కొని, టెంపో ఎక్కాం నలుగురం మళ్ళీ.

జోరుగా పోతున్న టెంపోలోంచి, సిటీబస్ స్టాప్ వద్ద చూశాను. పార్వతీశం, పెళ్ళాం పిల్లలూ బస్సుకోసం ఎదురు చూస్తూ కనుపించారు ఆ క్షణంలో, ఆ పీనాసి వెధవ తమ్ముడని చెప్పుకునేందుకే సిగ్గేసింది

"లాటరీలో కోటి రూపాయిల ప్రైజు వచ్చినా, వీడి బ్రతుక్కి ఆకు చెప్పులూ, కాటన్ చొక్కాలూ, సైకిల్ తొక్కుళ్ళూ, రిజర్వ్ క్లాసులూ, సిటీ బస్సులూ తప్పవు..." అన్నాను పైకి పార్వతీశం మీది కోపాన్ని మాటల్లోకి మార్చుతూ

వసంతా, పిల్లలూ పగలబడి నవ్వారు ,

"నాలుగు కోలా పన్నెండు, టింపోలకి ఇరవై, టికెట్లకి ఇరవై, టికెట్లు బ్లాకులో కొన్నందుకు అదనంగా యిచ్చిన మరో ఇరవై, సిగరెట్లకీ, పాప్‌కార్న్‌కి పది ... మొత్తం ఎనభైకి పైనే ఖర్చయింది " - అని మనసులో లెక్క కట్టి "ఈ సినిమాకి మనకి ఎనభై ఖర్చయింది ఆ సన్నాసి మొత్తం ఇరవైలో తేల్చేసి ఉంటాడు" అన్నాను వసంతతో సిగరెట్ దమ్ము గట్టిగాలాగి వదులుతూ

"చేసుకున్న వాళ్ళకు చేసుకున్నంత! మునుపటికే సామెత చెప్పినట్లు, రాజు కూతురిక్కూడా ముష్టి రాత తప్పలేదట రాత అలాగ ఉంటే మీ తమ్ముడనగా ఎంత?" అంది వసంత దండిగా మిగిలిపోయిన అన్నం, కూరల్ని పనిమనిషి కోసం అట్టే పెడుతూ.

* * * *

పార్వతీశం -

"ఇవాళ వెలిగిన వెలుగులకి అన్నయ్య ఎక్కడో ఓ వంద రూపాయిలు అప్పు చేసే ఉంటాడు' అనుకున్నాను అన్నంలో మజ్జిగ కలుపుకుంటూ.

"నాన్నా మనం కూడా టింపో మీద వచ్చి ఉంటే, ఇంటికి అరగంట ముందుగా వచ్చేసే వాళ్ళమేమో?" అన్నాడు రాజు పెదనాన్న కుటుంబాన్ని తలుచుకుంటూ

"దానికేం? టింపోమీద తప్పకుండా రావొచ్చు -నువ్వో చిన్న పని చేస్తే ఈసారి మేత్స్ టీచర్ అంత బాగా చెప్పడంలేదని అదనంగా పెట్టించుకున్న ట్యూషన్ మానేసి ఆ ఖర్చు తగ్గిస్తే" అన్నాను

"ఏం మాట్లాడాలో తెలియక తల వంచుకున్నాడు రాజు.

మూడు ఏభయిలు!!!

"చూడు రాజూ! సినిమాకి వెళ్ళడం అన్నది ముఖ్యం గాని, ఎలా వెళ్ళమన్న దానితో నిమిత్తమేమిటి చెప్పు! సినిమా చూడ్డానికి మూడుగంటలు స్పేర్ చేయదలచిన నీకు, టింపో మీద వచ్చి ఆదాచేసే అరగంటా అంత విలువైనదని అనుకోను. సాయంకాలం కడుపు నిండా ఫలహారంచేసి, కాఫీలు తాగి బయలుదేరిం తర్వాత, సినిమాహాల్లో, ఆ అపరిశుభ్ర వాతావరణంలో, అనవసరమైన తిళ్ళు తినడం, ఆరోగ్యాన్ని పాడు చేసుకోడం ఎందుకు చెప్పు? సినిమాలు చూడ్డానికి టాక్సీలూ, కూరల మార్కెట్ నుండి కూరలు తెచ్చుకునేందుకు రిక్షాలూ అవసరమా చెప్పు! జీవితంలో నేర్చుకోవలసింది, డబ్బు సంపాదించడంకాదు. సంపాదించిన సొమ్మును అర్థవంతంగా ఖర్చు పెట్టడం - తెలిసిందా? ఈ రోజు నీవింట్లో ఉండి చదువుకుంటున్నావని మిగిలిన నాలుగు రాళ్ళూ ఆదా చేయకుండా దుబారాగా ఖర్చు పెట్టేస్తే ... రేపు పై చదువుల కోసం మరో ఊరికి వెళ్ళవలసి వస్తే, అదనంగా పెరిగే ఆ ఖర్చులకి డబ్బు ఎక్కడి నుండి తీసుకురావాలో నువ్వే చెప్పు!" అన్నాను.

"నన్ను క్షమించండి నాన్నా! మీరు చెప్పింది నిజమే." అన్నాడు రాజు రాజుకు, అర్థ సద్వర్థన కాస్త అర్థమయేటట్లు చెప్పినందుకు ఆనందంగా లోపలికి నడిచాను వక్క వేసుకుంటూ.

* * * *

విశ్వనాథం:-

మార్కులు బాగా రాకపోవడం వల్ల, వేణుకి ఏ గవర్నమెంటు ఇంజనీరింగ్ కాలేజీలోనూ సీటు రాలేదు. బ్రహ్మ ప్రయత్నం చేసిం తర్వాత మైసూర్‌లో ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలో మాత్రం సీటొచ్చింది– ఇరవై వేల రూపాయిల డొనేషన్‌తో.

"పి. యఫ్. లోనూ, సి. టి. డి. లోనూ కలిపి మొత్తం పదిహేను వేలయింది. కనీసం మరో ఆరేడు వేలు కావాలి వాడ్ని జాయిన్ చేయడానికి" అనుకున్నాను.

అలా అనుకోవడం – ఆ రోజుకు అది పదో సారి.

ప్రాణ స్నేహితులనుకున్న వాళ్ళు కూడా డబ్బు సర్దడానికి వెనుకంజ వేయడంతో, ఏం చేయడానికి పాలు పోలేదు

చివరికి మిగిలింది తమ్ము డొక్కడే. వాడే నన్నాదుకో గలడని పించింది ఆత్మాభిమానాన్ని చంపుకొని వాడింటికి బయలు దేరాను– జీవితంలో అతి ముఖ్యమైన మలుపులో వేణుని నిరుత్సాహపరచడం సుతరామూ ఇష్టంలేక.

పలకరింపులూ, కాఫీలూ, పూర్తయ్యాక అసలు విషయంలో కొచ్చాను.

"తమ్ముడూ! వేణుకి ఇంజనీరింగ్‌లో సీటొచ్చింది–" అన్నాను నాంది ప్రస్తావనగా.

"సంతోషం అన్నయ్యా!" అన్నాడు తమ్ముడు ముక్తసరిగా

"వాడ్ని కాలేజీలో జాయిను చేయడానికి కనీసం ఇరవై వేలుండాలి నేను మొత్తం పదిహేను వేలు జతపరిచాను. నువ్వెక్కడయినా అప్పుచేసి మిగిలింది సర్దుతే, నీ సొమ్ము పూవుల్లో పెట్టి.." అంటూ ఆగాను, మారిన పార్వతీశం ముఖకవళికలు గమనించి.

"అన్నయ్యా! అందని ఎత్తులకి ఎగరడం... క్రిందపడి కాళ్ళూ చేతులూ విరగ్గొట్టుకోడం స్వభావానికే విరుద్ధం కష్టపడి మార్కులు తెచ్చుకోలేని వాడిమీద, అంతలేసి ఖర్చులు పెట్టి ఇంజనీరింగ్ చదివించడం అంత మంచిది కాదేమో? దీనితో నీ ఆర్థిక పరిస్థితి ఎంతగా చితికి పోతుందో ఆలోచించు. ఆ డొనేషన్ కాలేజీలో చదువులు, మనలాంటి మధ్య తరగతి వారికోసం కాదు గాదెల్లో డబ్బు మూలిగే భూఖామందుల కోసం, కోట్లకి పడగలెత్తిన వ్యాపారుల కోసం– తన బాధ్యతల్ని ఎంతగా అర్థం చేసుకున్నకొడుకయినా, వార్ధక్యంలో చేయూత నీయగలడే గాని, తల్లిదండ్రుల పూర్తిభారాన్ని మోయలేడన్నయ్యా. వృద్ధాప్యంలో కాలం నెట్టడానికి, డబ్బు ఆదా చేసుకోవలసిన బాధ్యత మనదే నా ఉచిత సలహాలతో నీ మనసు నొప్పిస్తే నన్ను క్షమించు. అయినా మొన్న ఏభై రూపాయిలు అప్పీయని నా దగ్గర్నుండి, ఐదువేలు అప్పుగా ఎలా తీసుకెళ్దామనుకుంటున్నావో అర్థం గావడం లేదు" అన్నాడు పార్వతీశం.

నిష్కర్షగా వాడిచ్చిన సమాధానానికి మనస్సు చివుక్కుమంది

"తమ్ముడూ! ఇంతవరకూ నువ్వు డబ్బు జాగ్రత్త గలవాడవను కున్నానుగాని, స్వార్థపరుడవని ఏనాడూ అనుకోలేదు మనిషికీ, మనిషికీ మధ్య, కేవలం డబ్బే కాకుండా అనుబంధమనేది కూడా ఒక టుంటుందని మరచిపోకు నీకు చేతనై కూడా నాకు సహాయం చేయడం లేదని నాకు తెలుసు నువ్వు చదివేటప్పుడు నెలనెలా పంపించిన సొమ్ము సంగతే మరచిపోయావా? అవును! ఎందుకు మరచిపోవూ?



లోకంలో సహజంగా జరిగేది అదేకదూ. సిగ్గు చంపుకొని, స్వయంగా వచ్చి అడిగినందుకు, నీకన్నా పెద్ద వాడినన్న గౌరవమైనా చూపించకుండా బాగా బుద్ధి చెప్పావ్! అన్నాను విసురుగా కుర్చీలోంచి లేస్తూ.

ఆఖర్న అన్నమాట వాడిమీద బాగా పని చేసినట్టుంది ఒక్కక్షణం ఏదో ఆలోచించి, "అన్నయ్యా! ఒక్క నిముషం ఆగు!" అంటూ లోపలికి వెళ్ళాడు.

బీరువా తెరిచిన చప్పుడు వినిపించి.. తిరిగి మనసులో ఆశ మొలకెత్తింది

గదిలోంచి వస్తూనే, నా చేతికో ప్లాస్టిక్ కవరందించాడు. ఆత్రుతగా విప్పి చూశాను. కవర్లో పదివేల రూపాయిలకి ఫిక్సెడ్ డిపాజిట్ సర్టిఫికేట్ కనిపించింది. ఆశగా తమ్ముడి కళ్ళల్లోకి చూశాను

"అన్నయ్యా! నేను ఉద్యోగంలో జాయినవడం, నీకు వేణు పుట్టడం ఒక్కసారే జరిగాయి నీవు ఐదేళ్ళపాటు క్రమం తప్పకుండా, నాకు నెలకు పాతిక రూపాయిలు పాకెట్ మనీ పంపించేవాడివి గుర్తుందా? దానికి బదులుగా నా జీతం నుండి, నెలకు ఏభై చొప్పున ఐదేళ్ళపాటు సి. టి. డీ.లో దాచి ఉంచాను- ఐదేళ్ళ తర్వాత ఆ మొత్తాన్ని మీకిచ్చి ఆశ్చర్యంలో ముంచెద్దుదామనే ఉద్దేశ్యంతో. గాని నీ ఖర్చు దారీ తత్వాన్ని గమనించి ఆ ఆలోచన విరమించుకొని ఈ సొమ్మును ఫిక్సెడ్ డిపాజిట్ రూపంలో దాచి ఉంచాను. ఆ మొత్తం అలా పెరిగి పెరిగి ఈనాటికి పదివేలయింది. ఈ సొమ్ము నీదే. నీ యిష్టం వచ్చినట్టు ఖర్చుపెట్టుకో" అన్నాడు పార్వతీశం.

నా కళ్ళల్లో ఆనందాశ్రువులు నిలిచాయి. "థాంక్స్‌రా తమ్ముడూ! దీన్ని ఎన్. కేష్ చేయడానికి రేపొస్తాను దానికి నీ సంతకం ఉండాలిగా" అంటూ స్కూటర్ స్టార్ట్ చేసి యింటి ముఖం పట్టాను.

* * * *

విశ్వనాథం:-

జీవితంలో ముప్ఫయి ఆరేళ్ళు ఉద్యోగం చేసి సాధించిందల్లా- వేణుని ఇంజనీరుని చేయడం, చిట్టికి పెళ్ళి చేసి అత్తారింటికి పంపించడం ఈ కనీసపు కర్తవ్య నిర్వహణకే జీవితంలో అన్ని విధాలా అలిసి పోయాను. పదవీ విరమణ తదనంతరం, బాంకు వాళ్ళిచ్చిన ఇరవై వేల రూపాయిలు కరగి పోడానికి అట్టేకాలం పట్టలేదు.

ఢిల్లీలో పని చేస్తూ, నెలనెలా వేణు పంపించే వంద రూపాయిలూ ఏ మూలకూ సరిపోక పోవడంతో, బాంక్ మానేజర్‌గా రిటైరైన నాకు ఓ లాడ్జ్‌లో మానేజర్‌గా జాయినవక తప్పలేదు.

"జీవితం అంటే ఓ వెలుగు వెల్గడం" అనే ధోరణిలో జీవితాన్ని గడపిన మా ఉభయులిద్దరికీ. .. ఆ వెలిగిన వెలుగులు భయంకరమైన చీకట్లను మిగులుస్తాయని... తెలిసే సరికి ఎంతో ఆలస్యమై పోయింది. వయసులో అయిన దానికీ, కాని దానికి టింపోల మీద, టాక్సీలమీదా, తిరిగిన నాకు,

మూడు ఏభయిలు!!!

వృద్ధాప్యంలో గంటల కొద్దీ బస్సుల కోసం పడిగాపులు కాయడం, కిలోమీటర్ల కొద్దీ నడవడం...

"జీవితం ఎలా జీవించాలో".... విశదంగా వివరించాయి

అనాడు ఏభై ఎనిమిదేళ్ళకు జరిగిన మొదటి పదవీ విరమణకన్నా, త్వరలో జరుగబోయే రెండవ పదవీ విరమణ, మనసును పూర్తిగా కృంగదీస్తోంది.

అనాడు ...!

వేణు నెత్తిమీద పెట్టుకొని పూజిస్తాడన్న ఎండమావి లాంటి ఆశా, బేంక్ వాళ్ళిచ్చిన సొమ్ము భవిష్యత్ మీద ఆశను పెంచాయి

ఈనాడు !

ఉడిగి పోయిన జవసత్వాలూ, దుర్భర దారిద్ర్యమూ, ముందు మిగిలిన శేష జీవితమూ, వికటాట్టహాసం చేస్తూ ముందు నిలిచాయి. ఉద్యోగ విరమణ చేయమని ప్రొప్రయిటరు గారు చెప్పడం, ఆయనది తప్పు కాదేమో!

దెబ్బయి ఎనిమిదేళ్ళ వయస్సు నిండిన, తనను భరించడం, ఆయనకి కూడా కష్టమే మరి ఇవ్వవలసిన యింటద్దె, నెలసరి ఖర్చులు తలచుకునే సరికి ఒక్కసారిగా ఒంటి నిండుగా చెమట్లు పోశాయి

భయంకరమైన ఆలోచనలు, దుర్భరమైన భవిష్యత్‌ను కళ్ళముందు, నిలిపి నిద్రను దూరం చేశాయి.

వెంటనే మంచం మీదనుండి లేచి, వేణుకి, తమ్ముడికి సహాయం అర్థిస్తూ, ఉత్తరాలు వ్రాసి నిద్రలో కొరిగాను ఆశతో

* * * *

పది రోజులు భారంగా గడిచి పోయాయి ఇంతవరకూ, ఇద్దరిలో, ఏ ఒక్కరి నుండీ ఉత్తరం రాక పోయేసరికి మనసంతా ఆందోళనతో నిండి పోయుంది.

రైల్వే స్టేషన్‌ల వద్దా, సినిమా హాళ్ళ ముందూ, భగవంతుని మందిరాల వద్దా, వికృతమైన రూపాలతో, దీనంగా యాచించే యాచకు లందరూ, నిండు మనసుతో ఆహ్వానిస్తున్నట్టనిపించింది. ఎందుకో ఆ ఆలోచనతో తల తిరిగినట్లయింది.

కాస్త తమాయించు కొని, గబగబా తయారయి, లాడ్జ్‌కు బయలుదేరాను

"తాతగారూ? మీకో శుభవార్త!" అంటూ వేణు వద్ద నుండి వచ్చిన ఉత్తరాన్ని అందించాడు పోస్ట్ మేన్ దారిలో.

"థాంక్స్ బాబూ!" అంటూ ఉత్తరాన్ని లాల్చీ జేబులో పదిలంగా పెట్టుకొని బస్టాపు చేరుకున్నాను- పరుగులాంటి నడకతో బల్ల మీద కూర్చొని, ముఖానికి పట్టిన చెమటను పంచెతో తుడుచుకొని, కొండంత ఆశతో, వేణు వ్రాసిన ఉత్తరాన్ని చదవడం మొదలు పెట్టాను.

శ్రీయుతులునాన్న గారికి,

మీరు ఉత్తరంలో వ్రాసిన విషయాలు చదివి ఎంతో విచారించాను. మిమ్మల్నిద్దర్నీ మాతో బాటు ఇక్కడే ఉంచుకుందా మనుకున్నా, గాని ఈ ఇరుకు ఇంట్లో యిబ్బంది అవుతుంది. ఈ నెల నుండి ప్రతినెలా పంపించే వందతో బాటు అదనంగా మరో ఏభై రూపాయిలు పంపించగలను. ఢిల్లీ లాంటి మహానగరంలో ఖర్చులు మీకు తెలియనివి కావు. దయ చేసి ఈ డబ్బుతో సర్దుకోండి. మరేదైనా చిన్న లాడ్జిలో ప్రయత్నిస్తే ఉద్యోగం దొరక్క పోదు. ప్రయత్నించండి. అమ్మను అడిగినట్టు చెప్పండి.

రవి తేజం

ప్రజలంతా ఏకమైన
పరాజయమె లేదురా ...
సంఘ సమైక్యతలో నే
సమధర్మం గెలుచురా!

సమ సమాజ నిర్మాణము
ప్రజల వీర యాగమురా ...
ఉదయించే రవి తేజము
నాప గలుగు నెవడురా !

స్వార్థపరుల మాయ వలల
పడని వాడె ధీరుడై
సమ సమాజ న్యాయముకై
నిలిచే మొనగాడురా !

శ్రమజీవుల సుఖం కోరి
పాటుపడే వీరుడే-
ప్రజల నేత, ప్రజల భ్రాత
ప్రజల యోధ వరుడురా!

విప్లవ చైతన్య ధార
కడ్డు కట్టు లేవురా ...
శ్రమజీవుల దోచుకొనే
దొరలు నిలువలేరురా ...

విప్లవాగ్ని విజృంభించ
ఆర్పగలుగు నెవడురా?
ఆగదురా పోరాటం-
అవనీస్థలి నిండురా!

ధూర్తలోక దోపిడీల
కాల్చు అగ్ని కెరటమై ...
ఆర్తనాద మిక లేదని
చాటు సుధాకిరణమై!!

-సోమసుందర్

కోడలూ మీ యిద్దరికీ నమస్కారాలు చెప్పమన్నారు వెంటనే ఉత్తరం వ్రాయండి

మీ వేణు

నట్టనడి సముద్రంలో, తుఫానులో ఒంటరిగా చిక్కుకున్న నావలా తయారయిన నా జీవితానికి బలమైన ఆయుధంతో వేణు చిల్లు పొడిచాడనిపించింది– ఈ ఒక్క ఉత్తరంతో.

ఎన్నో ఆశలు పెంచుకొని, వీడికోసం, వాడి చదువుకోసం, అందిన చోటల్లా అప్పులు చేశాను. చివరికి సాధించిందేమిటి?

"కొడుకు పెద్ద ఇంజనీరుగా పనిచేస్తుంటే.... మీకిదేం ఖర్మండీ" అన్న పరామర్శ తప్పించి.

సరిగ్గా ఆక్షణంలో తమ్ముడు మళ్ళీ జ్ఞాపకం వచ్చాడు. ఆరోజు ఐదు వేల రూపాయిల అప్పుకోసం పోయినప్పుడు వాడిచ్చిన సలహా మనసులో మెదిలింది. వాడు చెప్పినట్లు వేణుని ఆ కాలేజీలో ఇంజనీరింగ్ చదివించడం నిజంగా శక్తికి మించిన పనే అయింది.

బహుశా కష్టమనేది తెలియకుండా పెంచడమే నేను చేసిన నేరమేమో అనిపించింది. జీవితమంటే నవ్వుల నావా, పువ్వుల వానగా పెరిగిన వేణుకి, ఈ నాటి నా పరిస్థితి ఎలా అర్థమౌతుంది? వృద్ధాప్యంలో ఆసరాగా ఉంచుకోవలసిన పి. యఫ్. అంతా వయసులోనే ఖర్చు చేసిన, నన్ను ఈ నాడు ఆదుకునే నాధుడెవరు?

'పార్వతీశం చెప్పినట్లు శక్తికి మించిన ఎత్తులకు ఎగరడం' నే చేసిన తప్పు. ఎంతగానో ఆలోచించి ఆనాడు వాడిచ్చిన సలహాను తృణీకరించిన నాకీ శిక్ష పడవలసిందే.

ఆక్షణంలో "ఎవరికి ఎవరూ బంధమూ.... " అన్న ఘంటసాల వారి పాట జ్ఞాపకం వచ్చింది. దానితో బాటు ఎప్పుడో చదివిన ఓ గేయం తలపులలో నిలిచింది.

ఖర్చు మీదను అదుపు
దాని నందురు పొదుపు
ముదిమి వయసుకు మదుపు
ఓ చదువులమ్మా!

కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి పంచకొంగుతో నెమ్మదిగా కళ్ళు తుడుచు కున్నాను ఎవరూ చూడకూడదని.

ఒకే తల్లి కడుపున పుట్టినా, ఇద్దరి జీవన సరళులలో ఎంతటి వ్యత్యాసం!

అదుపు లేని అడవి గుర్రంలా విశృంఖలంగా పరుగు లెత్తిన నాజీవితం! రౌతు చేతి గుర్రంలా క్రమమైన పద్ధతిలో పరుగు తీసిన తమ్ముడి జీవితం.

'పొదుపు' అనే మాటే బూతుగా అనిపించే వాతావరణంలో పెరిగిన వేణు ఆలోచనా పద్ధతే మారిపోయింది

ఒక కొలిక్కి రాని ఆలోచనలతో మెదడు మొద్దుబారింది వణికే చేతులతో వేణు వ్రాసిన ఉత్తరాన్ని చించి పారేశాను.

వేణు లాగే ఆ కాగితాలు కూడా నానుండి దూరంగా ఎగిరిపోయాయి

"తాత గారూ! మనం ఎక్కాల్సిన బస్సొచ్చింది" అని చెప్పింది రోజూ నాతో బాటే బస్సులో ప్రయాణం చేసే కాన్వెంటు పాప

థాంక్స్ బేబీ' అంటూ ఆమె తలనిమిరి, బస్సెక్కాను

★ ★ ★

"ఈ ఉద్యోగానికి ఇది అఖరు రోజు! జీవితానికి అఖరు రోజు ఇంకా ఎంత దూరముందో!" అనుకుంటూ బస్సుదిగి లాడ్జ్‌కు నడిచాను.

అనుకున్నట్లుగానే, నా సీట్లో మరో వ్యక్తి కనుపించాడు.

ప్రొప్రయిటరుగారి వద్దకు వెళ్ళాను– చివరిసారిగా నమస్కరించి పోదామని.

నన్ను చూసిన వెంటనే "చూడండి విశ్వనాధం గారూ! ఈ నెల నుండి, మానేజరుగా ఆ కొత్త వ్యక్తిని నియమించాను. ఇన్నేళ్ళుగా విశ్వశనీయంగా పని చేసినందుకు, కృతజ్ఞతగా ఈ శాలువా, రెండు వేల రూపాయిలూ అదనంగా యిస్తున్నా. ఉంచండి" అంటూ చేతికి ఓ పేకెట్ అందించి, తిరిగి తన పనిలో మునిగి పోయాడు ప్రొప్రయిటరు.

గత పద్దెనిమిదేళ్ళుగా, నా జీవితానికో ఆధారం చూపిన, అతనికి మనస్ఫూర్తిగా నమస్కరించి బయటకు నడిచాను నిశ్శబ్దంగా రద్దీ టైము కాక పోడంతో అరగంట చూసినా బస్సురాలేదు. సరిగ్గా ఆ క్షణంలో జ్ఞాపకం వచ్చాడు పార్వతీశం– ఇలాగే బస్టాండులో నిల్చొని.

ఆరోజు వాడినీ, వాడి కుటుంబాన్నీ చూసి, హేళనగా నవ్విన నవ్వులు , వికటాట్టహాసాలై మనసుని దొల్చేస్తున్నాయి.

"అప్పుడు ఏమాత్రం జాగ్రత్తగా ఉన్నా... అనవసరమైన ఖర్చులూ, విలాస కరమైన హోటలు భోజనాలూ, అయినదానికీ కాని దానికీ చేసిన టాక్సీ ప్రయాణాలూ, ఖరీదైన సిగరెట్లూ కాస్త తగ్గించి ఉంటే. ఎంత మిగిలి ఉండేదో అనిపించింది ఆ చిన్న మొత్తాలు పెరిగి. . పెరిగి . ఎంత బాసటగా నిలిచేవో అనిపించింది ఆనాడు అదా చేయాలన్న ఆలోచనే చేదుగా ఉండేది ఆ ఆలోచన– ఈ నాటి జీవితాన్నే చేదు చేసింది.

పెద్ద రొద చేసుకుంటూ వచ్చిన బస్సు, ఆలోచనలకు అంతరాయం కలిగించింది. నిస్త్రాణగా బస్సెక్కాను.

★ ★ ★

తిండి తిని నిద్రపోయానన్న మాటే గాని మనసునిండా ఆలోచనలే. జవాబు లేని ప్రశ్నలే.

ప్రాణంతో ప్రాణంలా చూసుకున్న వేణుకు బరువైపోయాం– ఈ ముదిమి వయసులో. ఎంతో తెలివిగా నిస్సహాయతను తెలియ జేస్తూ, బాధ్యతను పూర్తిగా వదిలేశాడు.

ఇక మిగిలిందల్లా ఒకే ఒక్క ఆశ!

తమ్ముడి వద్ద నుండి, ఎంతగానో ఎదురుచూస్తున్న ఉత్తరం! ఆ ఆశకూడా అడియాసగా మిగులుతే.....!

మెదడును దొల్చేస్తున్న ఆలోచనలకి ఫుల్‌స్టాప్ పెట్టినట్లు పోస్ట మాన్ ఉత్తరాన్ని యిచ్చాడు.

వణికే చేతులతో ఉత్తరాన్ని విప్పి చదవడం మొదలు పెట్టాను.

ప్రియమైన అన్నయ్యకు,

నమస్కరించి వ్రాయునది. ఉత్తరంలో వివరించిన నీ పరిస్థితి ఊహించుకుంటే, విచారం కన్నా, ఇంత వరకూ నాకు తెలియనీ యనందుకు.... నీపై కోపం వచ్చింది.

"ఏ సమాచారం లేక పోతే.... అది మంచి సమాచారమే" అన్న సూక్తిమీద ఉన్న నమ్మకంతో, నీ పరిస్థితి తెలుసుకునేందుకు అంతగా ప్రయత్నించలేదు.

తెనాలి నన్నపనేని కళామందిరంలో ఇటీవల జరిగిన లిటిల్ సిటిజన్స్ 8వ వార్షికోత్సవ సందర్భంగా ప్రసంగిస్తున్న శ్రీమతి దోకల సుజాతదేవి (రచయిత్రి), ముఖ్య అతిథి శ్రీ యిాడ్పుగంటి లక్ష్మణరావు, అధ్యక్షత వహించిన శ్రీ కొసరాజు శివప్రసాద్ (సెక్రటరీ ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్) గార్లని చిత్రంలో చూడవచ్చు.



నామ సార్థకత

ధర్మపథం

పేరు సంజ్ఞ కోసమే పెట్టుకొన్నా, కొన్ని సందర్భాలలో దానికి ఎంతో విలువ ఉంటుంది. ఆ విలువ దానికి వ్యక్తిని బట్టి లభిస్తుంది. దీనికి ఉదాహరణగా శ్రీరాముణ్ణే తీసుకోవచ్చు.

విష్ణుదేవుని పది అవతారాలలో ముగ్గురు రాములున్నారు. మొదటివాడు భార్గవరాముడు, రెండవవాడు దశరథరాముడు, మూడవవాడు బలరాముడు. కాని, "రాముడు" అని స్మరిస్తే శ్రీరాముడే స్ఫురణకు వస్తాడు కాని, తక్కిన యిద్దరిలో ఎవ్వరూ స్ఫురణకు రారు. భగవంతుని పరిపూర్ణాంశం శ్రీరామునిలో ఉండడమే దీనికి కారణండా తోస్తుంది. రామనామ స్మరణ వల్ల పాపాలు నశిస్తాయంటే - శ్రీరామ నామస్మరణను మాత్రమే గ్రహించవలసి ఉన్నది. పరశురామ, బలరాములకు ఆ నామ స్మరణతో ప్రసక్తి లేదు.

ఇలాగే - రాఘవుడనే పేరు శ్రీరామునికి మాత్రమే చెంది ఉన్నది. సుప్రసిద్ధుడైన రఘు మహారాజు వంశంలో పుట్టిన అందరూ రాఘవులు కావచ్చు. రఘుకుమారుడు అజుడు, అతని కుమారుడైన దశరథుడు, దశరథుని యితర పుత్రులగు భరత-లక్ష్మణ, శత్రుఘ్నులు, దశరథుని మనుమలు, ముని మనుమలు మొదలైన అందరూ రాఘవులు కావచ్చును. కాని రాఘవుడంటే శ్రీరాముడే కాని మరొకరు స్ఫురణకు రారు. రాఘవుడనే పేరు శ్రీరాముని పట్ల రూఢమై పోయినది. కారణం - ఇంద్రుణ్ణి కూడా జయించగల రఘుమహారాజు శౌర్య పరాక్రమాలు, ఔదార్యాది గుణాలు సమగ్రంగా శ్రీరాముని యందు మాత్రమే కనపడుతున్నవి. ఈ విధంగానే "రఘువీరు"డనే పేరు కూడా శ్రీరామునికి మాత్రమే చెందియున్నది. లక్ష్మణాదులు, శ్రీరాముని పుత్రులు కుశలవులు మున్నగు వారున్నూ మహావీరులే! అయినా ఇరవై ఒక్కసార్లు రాజులను వెదకి వెదకి సంహరించిన పరశురాము నోడించిన బాహు విక్రమం, ఒంటరిగా ఖరదూషణాదులను పెక్కుమందినీ, దేవతలను గడగడలాడించిన రావణునీ సంహరింపగల బాహు పరాక్రమం శ్రీరామునకే ఉన్నందున రఘు వీర నామం అతనియందే సార్థకమయింది. ఉదాహరణకు మాత్రం ఇది చూపబడినది.

-బులుసు వేంకటరమణయ్య

మూడు ఏభయిలు!!!

'జీవితంలో కష్టమనేది కూడా ఉంటుంది' అన్న సత్యం తెలియనీయకుండా పెంచిన వేణు మీ యిద్దరి పూర్తి బాధ్యత స్వీకరిస్తాడని నేనను కొను ఆడంబరాలకు అతిగా ఖర్చు చేస్తూ, పొదుపు చేయాలన్న ఊహ లేశమాత్రమేనా లేని మీ వృద్ధాప్యం, దుర్భరమౌతుందని ఊహించాను..

గాని దయనీయంగా మారుతుందని అనుకోలేదు

నీవు అందిన చోటల్లా అప్పు చేసి, చేసిన పనులన్నీ నాజీవితంలో చిన్న మొత్తాల పొదుపు ద్వారా జరిగిపోయాయి పిల్లలిద్దరి చదువులకూ, పెళ్ళిళ్ళకూ కూడా. .. నేనప్పు చేయలేదంటే. నువ్వీ స్థితిలో కూడా నమ్మవేమో జీవితాన్ని సరియైన కోణం లోంచి చూస్తూ పెరిగిన రాజు, మమ్మల్నిద్దర్ని అర్థం చేసుకొని, అన్ని విధాలా సహాయకారిగా ఉంటున్నాడు. నేను కట్టుకున్న యింటి మీద వచ్చే, అద్దె, నా పి. యఫ్ మీద వడ్డీతో మాయిద్దరి జీవితాలూ సుఖంగా జరిగిపోతున్నాయి. ఇంతే కాకుండా అదనంగా రాజు పంపిస్తున్న సొమ్ము మిగులుతోంది

ఇలాంటి స్థితిలో, మిమ్మల్నిద్దర్ని ఆదుకోవడం కన్న నేను చేయగలిగిన, మహత్కార్యమే ముంటుంది చెప్పు? మీరిద్దరూ ఇక్కడికి వచ్చి ఉండడానికి రాజు కూడా, తన సమ్మతినీ, ఆనందాన్నీ వ్యక్తం చేశాడు నేనివాళే బయలు దేరి వస్తున్నా మీ రిద్దరూ నాతో బాటు బయలు దేరడానికి సిద్ధంగా ఉండండి ఒదినకు నానమస్కారాలు చెప్పు

ఇట్లు,
సీతమ్ముడు,
పార్వతీశం

ఉత్తరం చదివిన నాకనులనిండి రెండు కన్నీటి బొట్లు నేలమీద పడ్డాయి

అంతవరకూ, మౌనంగా నన్నే గమనిస్తున్న వసంత ఆందోళనగా చూసింది.

కన్నీళ్ళు తుడుచుకొని, చిరునవ్వుతో ఉత్తరాన్ని వసంతకు అందించాను. ఉత్తరం చదివిన వసంత కళ్ళల్లో.. కాస్త జీవం వచ్చింది

"వసంతా! ఎవరు మూడు ఏభయిలు బ్రతకాలని ఈ రోజు అన్నావు గుర్తుందా! నీ వన్న మాటలకు ఆ రోజు నవ్వాను. గాని, జీవితంలో మొదటి ఏభై ఏళ్ళ సంపాదనలో, రెండవ ఏభైకోసం కాస్తంత పొదుపు చేయక పోతే, విచ్చల విడిగా ఖర్చు పెడితే, జీవితం ఎంత దయనీయంగా మారుతుందో ఈ రోజు తెలిసింది ముదివి వయసులో, ఆయువు ముగిసే దాకా, కనీసపు అవసరాలతో కాలం నెట్టడానికి కూడా, యవ్వనంలో, బాగా సంపాయించే తరుణంలో పొదుపు చేయాలి కదూ" అన్నాను.

వసంత చేతిలో నున్న ఉత్తరం గాలికి రెపరెప లాడుతూ "ఔనన్నయ్యా!" అని చెప్పినట్లనిపించింది. □